క్లుప్తంగా

ఆర్డీఎస్‌కు నీరు విడుదల చేయాలి



అయిజ: తుంగభద్ర డ్యాంలో పుష్కలంగా నీరు ఉందని, యాసంగిలో ఆర్డీఎస్ ఆయకట్టు కింద సాగుచేసిన వరి పంటకు సాగునీరందించాలని పీఏసీఎస్ ప్రెసిడెంట్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం సింగిల్‌విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిలు స్పందించి వెంటనే ఆర్డీఎస్ కాలువకు సాగునీటిని విడుదల చేయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు జమాలుద్దీన్, అలంపూర్ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ రవి ప్రకాష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సత్యమయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

రేపు బాబు జగ్జీవన్‌రాం జయంతి

గద్వాల రూరల్: ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతి నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ అధికారి రమేష్‌బాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీన స్థానిక రాజీవ్‌మార్గ్ ముఖద్వారం వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహం పూలమాల వేసి వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాత ఎంపీడీవో కార్యాలయంలో సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కొనసాగుతున్న వాలీబాల్ లీగ్



అయిజ: పట్టణంలో ఈ నెల 1వ తేదీ నుంచి ప్రారంభమైన ప్రో వాలీబాల్ ప్రీమియర్ లీగ్ పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. మొత్తం 8 జట్లు పాల్గొని తలపడుతున్నాయి. ఒక్కొక్క టీం 4 మ్యాచ్‌లు ఆడనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఫ్లడ్ లైట్ వెలుతురులో క్రీడాకారులు హోరా హోరీగా తలపడ్డారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 20 వేలు, ద్వితీయ బహుమతి రూ. 15 వేలు, తృతీయ బహుమతి రూ. 10 వేలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

అగ్రిమెంట్ పత్రాలు అందజేత

గట్టు: మండల కేంద్రంలో గత నెల 18న గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్‌లకు టెండర్లు వేశారు. పలువురు వేలంపాటలో పాల్గొని ఔత్సాహికులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా షాపింగ్ కాంప్లెక్స్‌లను వేలంలో దక్కించుకున్న వారికి సోమవారం సర్పంచు ధనలక్ష్మి రెండు సంవత్సరాలు అగ్రిమెంట్ సంబంధించిన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణ, కో–ఆప్షన్ సభ్యుడు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



గద్వాల క్రైం: ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో సోమవారం మజ్జిగ పంపిణీని డీటీఓ పురుషోత్తం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహన యాజమానులు, డ్రైవర్లు, లైసెన్స్ తదితర సేవల కోసం వచ్చే వారికి మజ్జిగ అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది చక్రవర్తిగౌడ్, నర్సింహస్వామి, సాయి కార్తీక్ తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం



ధరూరు: పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీపీ నజీమున్నీసా బేగం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐకేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం)గ్రామీణ్ పేరుతో మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్, మేటీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ జబ్బార్, ఎంపీఓ కృష్ణమోహన్, సర్పంచు పద్మమ్మ, ట్రైనర్ కృష్ణమోహన్, తిరుపతిరెడ్డి, మహేష్, పరుశరాం, పాల్గొన్నారు.

ముమ్మరంగా ‘కంటి వెలుగు’



గట్టులో గొర్లఖాన్‌దొడ్డిలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



అయిజలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అయిజ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని 13వ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకటేష్, శ్రీరాములు, బీఆర్ఎస్ నాయకుడు ఎండీ మహబూబ్ పాష, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

గట్టు: మండలంలోని గొర్లఖాన్‌దొడ్డి, చాగదోన గ్రామాల్లో కంటి వెలుగు వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. రెండు గ్రామాల్లో మొత్తం 264 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. 8 మందికి కంటి అద్దాలను పంపిణీ చేయగా, 15 మందికి అద్దాల కోసం ప్రతిపాదనలు పంపించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు తిమ్మప్ప, నర్సింహులు, సూపర్‌వైజర్ స్వర్ణలత, ఏఎన్‌ఎంలు సాలమ్మ, విఘ్నేశ్వరి, జయమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ధరూరు: మండలంలోని జాంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగును జెడ్పీటీసీ సభ్యురాలు పద్మావెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ గణపతితో కలిసి ప్రారంభించారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్, లేదా అద్దాలను ఉచితంగా పంపిణీ చేస్తారని వారు పేర్కొన్నారు.

ఉండవెల్లి: మండలంలోని కంచుపాడులో కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం క్వాలిటీ కంట్రోల్ అధికారి దివ్య సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. కంచుపాడులో 139 మందికి, తక్కశిలలో 156 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.

బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం



బూడిదపాడులో పొలం దున్నుతున్న రంజిత్‌కుమార్

మల్దకల్: బహుజనుల రాజ్యాధికారం కోసమే పాదయాత్ర చేస్తునట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రంజిత్‌కుమార్ కోరారు. సోమవారం నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర మండలంలోని పాల్వాయి, పెద్దపల్లి, బూడిదపాడు, అమరవాయి, సద్దలోనిపల్లి గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలతో పాటు రైతుల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గద్వాలలో కుటుంబ పాలనకు చరమగీతం పాడుదామని పిలుపునిచ్చారు. కుటుంబపాలనతో నడిగడ్డలో సరైన విద్య, వైద్యం అభివృద్ధి లేక వెనుకబాటుకు గురైందని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో చిట్టిబాబు, లవన్న, విష్ణు, గోపాల్, కిష్టన్న, బీసన్న, లక్ష్మన్న, రాముడు, జమ్మన్న, మద్దిలేటి, సామేల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

రాజోళి: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సీహెచ్ కుర్మయ్య హెచ్చరించారు. సోమవారం మండలంలోని రాజోళి, తూర్పు గార్లపాడు గ్రామాల్లోని తుంగభద్ర నది నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు వాహనాలను ఆయన తనిఖీ చేశారు. మైనింగ్, రెవెన్యూ శాఖల ద్వారా తీసుకున్న ప్రొసిడింగ్స్‌ను పరిశీలించారు. కాగా వడ్డేపల్లి, రాజోళి మండలాల్లో మన ఊరు మన బడి, సీసీ రోడ్ల కోసం ఇసుకకు అనుమతులు తీసుకొని ఇసుక తరలిస్తున్నారని ఎస్ఐ వివరించారు.

పోరాట వీరుడు కొమురయ్య



కేటీదొడ్డి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు, నిజాం నిరంకుశ పాలనపై పోరాటం చేసిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని తహసీల్దార్ సుందర్ రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ యువత ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ఉదయ్ కుమార్, ఆపరేటర్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

భవానీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో భవానీమాత

గట్టు: మండల కేంద్రంలోని భవానీమాత ఆలయంలో సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలో విగ్రహాలను ప్రతిష్ఠించి 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని వెండి ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌కే సమాజ్ గౌరవ అధ్యక్షుడు మోరోజి తిప్పన్న, అధ్యక్షుడు కేపీ అంబుసా, సభ్యులు వెంకటేశ్వర్లు, ఈరన్న, లక్ష్మణ్, తిమ్మప్ప, నారాయణ, రఘు, చందు, మంజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

మల్దకల్: రోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటునట్లు డాక్టర్ స్వరూపరాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందజేయాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు చేయించుకునే విధంగా గర్భిణులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ, బాలింతలకు అందజేస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీధర్, సత్యమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల ఊసే లేదు



క్యాతూర్‌లో డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

అలంపూర్ రూరల్: ఏ గ్రామానికి వెళ్లినా ఇందిరమ్మ ఇళ్లే ఉన్నాయని ఎక్కడ కూడా డబుల్ బెడ్రూం ఇళ్లు లేవని మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు. అలంపూర్ మండలంలోని క్యాతూర్‌లో మంజూరైన డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద సోమవారం ఆయన కాంగ్రెస్ కార్యకర్తలతో బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని విమర్శించారు. సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట ప్రాంతాలలో మాత్రమే అధిక సంఖ్యలో ఇళ్లు నిర్మిస్తున్నారని మిగతా ప్రాంతాలలో పేదలు లేరా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందజేస్తామన్నారు. అదేవిధంగా హాథ్ సే హాథ జోడో యాత్రలో భాగంగా పట్టణంలో పాదయాత్ర కొనసాగింది. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగారు. కార్యక్రమంలో నాయకులు రాము, నర్సింహ, రామకృష్ణ, కోనేరు గోపాల్, రామకృష్ణ రెడ్డి, నాగరాజు, దేవేందర్, నాగశిరోమణి, సుజత, సులోచనమ్మ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భోజన వేళలో మార్పులు

ఉండవెల్లి: పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమైన సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉన్న రెండు అంగన్‌వాడీ కేంద్రాలలో భోజనం వేళలో మార్పులు చేశారు. ఈ పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడంతో అంగన్‌వాడీ కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు భోజనం ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం వేళ వడ్డించాల్సి ఉన్నా ఎండలకు తీవ్రంగా ఉండటంతో ఎవరు రారని ఉద్దేశ్యంతో భోజనవేళలు మార్పులు చేశారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కేటీదొడ్డి: అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల మేరకు కుచినెర్ల గ్రామానికి చెందిన ఆంజనేయులు గ్రామం నుంచి మల్లాపురానికి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తున్నాడు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. యజమాని ఆంజనేయులు, డ్రైవర్ శివపై కేసునమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

రేపు ఆర్డీఎస్ రైతుల నిరసన

శాంతినగర్: ఆర్డీఎస్ నీటి సమస్య గురించి బుధవారం నిరసన దీక్ష చేపడుతున్నట్లు సమన్వయకర్త పూర్ణచంద్రరావు, అఖిల పక్ష నాయకులు, ప్రజాసంఘాల నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుమ్మిళ్ల లిఫ్ట్ ప్రారంభించినా పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరందడంలేదని, మల్లమ్మకుంట, జూలెకల్, వల్లూరు రిజర్వాయర్లు నిర్మించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

పదో తరగతి పరీక్షలు ప్రారంభం



ఉండవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు



మానవపాడులో హాల్‌టికెట్ నంబర్లు చూస్తున్న విద్యార్థులు



మల్దకల్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ హరికృష్ణ



అయిజ విద్యార్థులను తనిఖీ చేస్తున్న అధికారులు



పాతపాలెంలో పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు



రాజోళిలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

ధరూరు: మండలంలో ధరూరు, మార్లబీడు, ఉప్పేరులో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. సోమవారం మొదటి రోజు తెలుగు పరీక్షకు ధరూరులో మొత్తం 278 మంది విద్యార్థులకు 277 మంది, ఉప్పేరులో 242కు 241 మంది, మార్లబీడులో 159 విద్యార్థులకు 156 మంది హాజరయ్యారు. మొత్తం 5 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

గట్టు: మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో 199 మంది విద్యార్థులకు 197 మంది, ఉన్నత పాఠశాలలో 94 మందికి 94 మంది, మాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 150 మందికి 150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల బయట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 135 మంది, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 127 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇద్దరు గైర్హాజరయ్యారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో 160 మందికి 159 మంది హాజరయ్యారు.

రాజోళి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 114 మంది విద్యార్థులకు 112 మంది హాజరయ్యారు.

కేటీదొడ్డి: మండల వ్యాప్తంగా 276 మంది విద్యార్థులకు గాను నందిన్నె, పాతపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు కేంద్రాలలో ఒక విద్యార్థి మాత్రమే గైర్హాజరయ్యారు.

అలంపూర్: న్యూప్లాట్స్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ హరిజనవాడ పాఠశాలతో పాటు ఇటిక్యాల మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాలలో పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరయ్యారు.

అయిజ: పట్టణంలోని ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో మొదటిరోజు మొత్తం 936 మంది విద్యార్థులకు 7 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 53 మంది ఇన్విజిలేటర్స్, 6 మంది సీఎస్‌లు, 6 మంది డీఓలు విధులు నిర్వర్తించారు.

మల్దకల్: మండల కేంద్రమైన మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలో 483 మందికి గాను 481మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ హరికృష్ణ, ఎస్సై శేఖర్‌లు తనిఖీ చేశారు.

మానవపాడు: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మొత్తం 289 మంది విద్యార్థులకు గానూ 284మంది విద్యార్థులు హాజరయ్యారు.

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌లో పట్టణ జెడ్పీహెచ్ఎస్ 270 మంది విద్యార్థులకు 269 మంది, రాఘవేంద్ర పాఠశాల సెంటర్‌లో 290 మంది విద్యార్థులకు 288 మంది, రవీంద్ర ఎయిడెడ్ పాఠశాల సెంటర్‌లో 161 మంది విద్యార్థుల్లో 160 మంది విద్యార్థులు హాజరయ్యారు.

విద్యుత్ సరఫరా లేక..

మానవపాడు: పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించామని అధికారుల మాటలు కాగితాలకే పరిమితమయ్యాయి. క్షేత్రస్థాయిలో పరీక్ష కేంద్రాలలో విద్యుత్ సరఫరా లేక అవస్థలు పడ్డారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమైనా 10.10 గంటల వరకు విద్యుత్ సరఫరా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు



ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

అయిజ: చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తెల్లమ్మ అన్నారు. సోమవారం జాతీయ పోషణ పక్షంలో భాగంగా మిల్లెట్స్ ఆఫ్ ది ఇయర్ సందర్భంగా మండలంలోని ఉప్పల అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాల వినియోగంపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. అదేవిధంగా మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, పాల్గొన్నారు.

స్మృతివనంలో ప్రత్యేక సౌకర్యాలు



పనులు పరిశీలిస్తున్న బీఎస్ కేశవ్

గద్వాల రూరల్: పట్టణంలోని స్మృతివనంలో మహిళలకు, పిల్లలకు, పెద్దలకు ఆటవిడుపు కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక స్మృతివనం పార్కును పరిశీలించారు. మహిళల కోసం ఓపెన్ జిమ్, చిన్నారులు ఆడుకునేందుకు అవసరమైన ఆట సామగ్రి, అదేవిధంగా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్కులో గ్రీనరీని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిరోజు పార్కును పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేకంగా మున్సిపల్ కార్మికులను నియమించినట్లు తెలిపారు. ఈ నెలాఖరులో పార్కులో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం



మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

గద్వాల న్యూటౌన్: ఈనెల 6వ తేదీ భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 592 పోలింగ్ బూత్‌స్థాయిలో పార్టీ జెండాను ఆవిష్కరించాలన్నారు. మండల, పట్టణ అధ్యక్షులు ప్రతి పోలింగ్‌బూత్‌లో పార్టీ జెండాను ఎగురవేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, కౌన్సిలర్లు శ్రీరాములు, జయశ్రీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు పట్టాల పంపిణీ



మాట్లాడుతున్న తహసీల్దార్ సుబ్రమణ్యం

అలంపూర్: నిబంధనల మేరకు ఇళ్ల ప్లాట్ల పట్టాల పంపిణీ చేపడతామని ఇటిక్యాల తహసీల్దార్ సుబ్రమణ్యం అన్నారు. సోమవారం ఇటిక్యాల మండలంలోని ఉదండాపురం, షాబాద గ్రామాల్లోని ప్రభుత్వ స్థలాలను తహసీల్దార్, ఆర్ఐ సుదర్శన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ గ్రామస్తులతో మాట్లాడారు. గత ప్రభుత్వాలు గ్రామంలో సర్వే నంబర్ 90, 91లో ఉన్న ఐదు ఎకరాల స్థలం, షాబాద గ్రామంలో సర్వే నంబర్ 113లో ఉన్న ఐదు ఎకరాల స్థలం పేద ఇళ్ల స్థలాల కోసం సేకరించినట్లు తెలిపారు. పేదలకు పట్టాల పంపిణీలో భాగంగా స్థలాలను స్థలాలను పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. నిబంధనల మేరకు డిప్ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు మృతిపై ఎమ్మెల్యే సంతాపం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గట్టు: బీఆర్ఎస్ నాయకుడు మొద్దు భీమన్న (69) సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, స్టేట్ కన్జ్యూమర్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప ఇందువాసి గ్రామానికి చేరుకుని మొద్దు భీమన్న భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయల సంస్థ చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బల్గెర హనుమంతు, సర్పంచు జీవమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రాముడునాయుడు, కృష్ణ, వీరారెడ్డి, బజారి ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

గద్వాల రూరల్: పేదలకు మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో ఉపయోకరకంగా ఉందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్, మల్దకల్ మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆయన సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, నారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన



కలుకుంట్లలో ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రమణారావు

మానవపాడు: మండలంలోని కలుకుంట్ల, అమరవాయి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం ఎంపీడీఓ రమణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పనులకు వచ్చే కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తరుచుగా తాగునీరు తీసుకోవాలని కోరారు. నర్సరీలను పరిశీలించి విత్తనాలు వేసిన ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.